తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
8 అక్టోబర్ 2025
పేజీలు : 08
Follow :




## సిజెఐ బిఆర్ గవాయ్‌పై దాడిని
# తీవ్రంగా ఖండిస్తున్నాం
### ములుగు జిల్లా లాయర్లు

**ములుగు, అక్టోబర్07(జనం సాక్షి):** భారతదేశ అత్యున్నత సుప్రీంకోర్టులో సోమవారం రోజున సిజెఐ బి.ఆర్.గవాయ్ పై ఓలాయర్ దాడిని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం రోజున ములుగు జిల్లా కోర్టు ఆవరణంలో నిరాసన తెలిపి కోర్టు పనివేళలో రద్దు చేశారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై తాడిని నిరసిస్తూ మంగళవారం కోర్టు సెలవు దినం ప్రకటించారు.ములుగు జిల్లా లాయర్లు అధ్యక్షులుసిహెచ్ వేణుగోపాల చారి,ప్రధాన కార్యదర్శి బిక్షపతి, వినయ్ కుమార్,వెంకటేశ్వర్లు,బొల్లి సారంగపాణి, సుధాకర్, స్వామి దాస్, ఒరుగంటి రాజేందర్,ఎం.అశోక్, ఎం.విజయ్ కుమార్,రాజకుమార్,విజయ్ కుమార్, చంద్రయ్య, అర్చన, వెంకష్, ఎండి మనోసూర్ పాల్గొన్నారు.




## సమాధానాలు చెప్పలేక
# ధోకా కార్డులా..?

- బీఆర్ఎస్ పాలనలోనే సమగ్రాభివృద్ధి
- ప్రతిపక్షంలో ఉన్నాం ప్రజల పక్షాన పోరాటం చేస్తాం
- ఇచ్చిన హామీలపై ప్రజలే నిలదీస్తారు
- బాకీ కార్డుతో చైతన్యం తీసుకువస్తున్నాం
- ఎన్నికలంటే భయపడుతున్న కాంగ్రెస్
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) :** అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలపై సమాధానాలు చెప్పలేక ధోకా కార్డులంటూ చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలోనే సమగ్రాభివృద్ది జరిగిందన్నారు. ప్రతిపక్షం లో ఉన్న బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదా లో మాకు ప్రశ్నించే హక్కు ఉందని, దానికి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ మోసపూరిత పాలనను కొనసాగి స్తుందని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిలదీసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మిగతా 11లో..

## సమాచార హక్కు చట్టంపై
# పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 07(జనంసాక్షి) :** సమాచార హక్కు చట్టం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా అధికారులకు నిర్వహించిన శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తేదీ నుండి మొదలైన సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు అధికారులు సమాచార హక్కు వారోత్సవాలను జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించాలని అధికారులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పిఐఓ లు, ఎపిఐఓ లు, ట్రైనర్ హమీద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఈ నెల 5 వ

# డాక్టర్ కోసం ఎదురుచూపు

- సమయపాలన పాటించని వైద్యులు
- ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో ఎవరికి తెలియదు
- డాక్టర్ రాక కోసం చెట్ల కింద ఎదురుచూస్తున్న రోగులు

**ఆత్మకూర్, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వైద్య సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో ఎవరికి తెలియక రోగులు అవస్థలు పడుతున్నారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వస్తారని రోగులు ఎదురు చూస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి వివిధ గ్రామాల నుండి రోగులు బిపి, షుగర్, జ్వరం వివిధ వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వస్తే అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎంత అవస్థలు పడుతూ అక్కడే చెట్ల కింద గద్దెల మీద కూర్చొని ఎదురుచూస్తున్నారు. డాక్టర్లు 10 గంటలకైనా రాకపోవడంతో దిక్కు తోచని స్థితిలో రోగులు కూర్చున్నారు. మేము అనారోగ్యంతో వస్తే సమయానికి డాక్టర్ లేకుంటే మా పరిస్థితి ఏంటి అని పలు రోగులు వైద్యాధికారులను ప్రశ్నిస్తున్నారు.



మేము వివిధ గ్రామాల నుండి ఇబ్బంది పడుకుంటూ వస్తే ఇక్కడ వచ్చేసరికి వైద్య సిబ్బంది ఎవరు లేకపోవడంతో మ బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావట్లేదని అంటున్నారు. వైద్య సిబ్బంది సకాలంలో ప్రాథమిక ఆరోగ్య సెంటర్ కు వచ్చి వైద్యం అందించాలని పలువురు రోగులు ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. జిల్లా వైద్యాధికారులు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలుపుతున్నారు. వైద్యాధికారులు ఈ ప్రాథమిక కేంద్రాన్ని 24 గంటలుగా మార్చి మండల ప్రజలకు వైద్య సేవలు అందించాలని పలువురు గ్రామ ప్రజలు జిల్లా అధికారులను కోరుచున్నారు.

## ఏటిసి నైపుణ్య కోర్సులను
# యువత సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఏటూరునాగారం, అక్టోబర్ 07(జనంసాక్షి) :** ఏటిసి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఏటూరునాగారం, వాజేడు మండలాలలోని, ప్రభుత్వ ఆర్ఐటిఐ, ఎటిసి కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపస్ లను పరిశీలించి, సిబ్బందితో, శిక్షణార్థులతో మాట్లాడి, శిక్షణ కార్యక్రమాల పురోగతి, సదుపాయాలు, ఏటిసి పనుల స్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఏటీసీ కోసం వచ్చిన మెషినరీ, ఫర్నిచర్, కంప్లీట్ కావలసిన పెండింగ్ పనులు, రిక్రూట్మెంట్ అయిన ట్రైనర్స్ గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అన్నివసతులు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ నాణ్యత, వృత్తి విద్యా సదుపాయాల విస్తరణ, విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల శిక్షణా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణా విధానాలను నవీకరించాలని అధికారులను ఇన్‌స్ట్రక్టర్లను సూచించారు. ప్రస్తుత ఏటిసి సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని అన్నారు.తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సందర్శనతో సంస్థలలో సిబ్బంది విద్యార్థుల్లో ఉత్తేజం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ప్రిన్సిపాల్ ఎస్ జగన్మోహన్ రెడ్డి, వాజేడు ప్రిన్సిపాల్ శేఖర్, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, ఇన్‌స్ట్రక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, అక్టోబర్ 7 (జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. మండలం లోని జీడిగడ్డ తండా గ్రామానికి చెందిన భూక్య వస్త్రం అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనం తరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ ఎంపీపీ జక్క అశోక్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపిటిసిలు చెరుకు పెల్లి విజేందర్ రెడ్డి, గుగులోతు చక్రు, మాజీ సర్పంచ్ బానోతు లాల్ సింగ్, అందె వెంకటరాములు, మంతుర్తి అన్వేష్, భూక్య స్వామి, పాల్గొన్నారు.

## దొంతి కాంతమ్మకు నివాళులర్పించిన దొమ్మటి




**పరకాల, అక్టోబర్ 7 (జనంసాక్షి):** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధ వ రెడ్డి తల్లి కాంతమ్మ గత మూడు రోజుల క్రితం మరణించగా మంగళ వారం రోజున హనుమకొండ హౌసింగ్ బోర్డులో ఎమ్మెల్యే నివాసంలో టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ పర్నెం తిరుపతి రెడ్డి, పెండ్యాల కొమురయ్య,వివేక్ రెడ్డి, అశోక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**పరకాల, అక్టోబర్ 7 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ,అభివృద్ధి పనులకు ఆకర్షితులై మంగళవారం రోజున పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి సమక్షంలో మండలంలోని వెల్లంపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివాలయం టెంపుల్ చైర్మన్ నేతాని ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు పైండ్ల కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి గ్రామ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నలుబాల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి రవి, పరకాల మాజీ వైస్ ఎంపీపీ నేతానీ ఆదిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ రావుల విజెందర్ రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, నేతానీ మల్లారెడ్డి, పరకాల కౌన్సిలర్ పసుల రమేష్, తిక్క పౌలు,నలుబాల పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఎస్డివోను సన్మానించిన ట్రాస్మా బృందం



**నిర్మల్ టౌన్, అక్టోబర్07, (జనం సాక్షి):** నూతనంగా నిర్మల్ జిల్లా షెడ్యూల్ తెగల అధికారిగా నియమితులైన దయానంద్ ని నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్య క్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ట్రాస్మా సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా బెస్ట్ ఆవలేబుల్ స్కూ ల్స్ కు రావాల్సిన బకాయిలను గురుంచి , సాధకబాధకాలను వారితో వివరి ంచరు. చాల రోజుల నుండి ప్రభుత్వం బకాయిలు విడుదల చేయంలో జాప్యం చేస్తోందని వెంటనే వాటిని విడుదల చేసేందుకు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో విజయ హై స్కూల్ కరెస్పాండంట్ నాగభూ షణ్, రవి హై స్కూల్ ఇంచార్జ్ లెలీనా మేడమ్ ,ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల మార్కెట్ నిరుపయోగం ప్రజల్లో ఆగ్రహం

- ముల్కనూర్ గ్రామంలో అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు




**భీమదేవరపల్లి అక్టోబర్ 07(జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ప్రభుత్వం నిధులతో నిర్మించిన చేపల మార్కెట్ ఇప్పుడు పూర్తిగా ముళ్లపొదలు చెట్లతో కమ్ముకుపోయి నిరుపయోగంగా మారింది. ఈ పరిస్థితి పట్ల గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు పరిశుభ్రత, నిర్వహణ బాధ్యతలను విస్మరించడం వల్లే మార్కెట్ వాడుకలోకి రాలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చేపల వ్యాపారుల సౌకర్యార్థం రోడ్లపై చేపల విక్రయాల వల్ల కలిగే ఇబ్బందులు నివారించేందుకు ప్రభుత్వం ఈ మార్కెట్‌ను నిర్మించినా ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యంతో అది వృథాగా మారింది. మార్కెట్‌లో విద్యుత్, తాగునీరు వంటి కనీస సదుపాయాలు లేకపోవడంతో మత్స్యకారులు అక్కడ విక్రయాలు చేయడం అసాధ్యమైంది. దీంతో గ్రామంలోని ప్రధాన రహదారులపైనే చేపల విక్రయాలు జరుగుతున్నాయి. చేపల వాసనకు ఆకర్షితమై కుక్కలు రోడ్లపై తిరుగుతూ ప్రయాణికులను వెంబడించడం కొరుక్కోవడం వంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది ప్రజల భద్రతకు ప్రమాదకరంగా మారింది. మార్కెట్‌లో సదుపాయాలు లేక మేము రోడ్లపైనే చేపలు అమ్మాల్సి వస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదుపాయాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయడం బాధాకరం అని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ తరఫున పన్నులు అద్దెలు సక్రమంగా వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్మించిన మార్కెట్‌ను వాడుకలోకి తేవడంలో పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులు విఫలమయ్యారని గ్రామస్థులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**- మత్స్యకారులు గ్రామస్థుల విజ్ఞప్తి...**

ఈ మార్కెట్‌పై తక్షణ చర్యలు తీసుకుని చేపల మార్కెట్‌ను వాడుకలోకి తేవాలి. పై అధికారులు వెంటనే చొరవ తీసుకుని మార్కెట్‌లో కనీస సదుపాయాలు కల్పించి చేపల విక్రయాలు రోడ్లపై కాకుండా మార్కెట్‌లోనే జరిగేలా చర్యలు తీసుకోవాలి అని వారు కోరుతున్నారు.

# కాటారం మండల కేంద్రంలో ఏటిసి తనిఖీ

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం అక్టోబర్ 7 (జనంసాక్షి):** యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణ అందించి ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు వేసే అధునాతన సాంకేతిక కేంద్రం సత్వరం యంత్రాలు, తరగతి గదులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏటిసి ప్రిన్సిపాల్ ను, అధ్యాపకులను ఆదేశించారు. మంగళవారం కాటారం మండలంలోని ఏటీసీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లలో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించారు. పరికరాలు సకాలంలో అమర్చకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పరికరాల ఏర్పాటు విషయంలో ఏర్పడిన సమస్యలను తన దృష్టికి తీసుకురాకపోవడంపై ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు. విద్యార్థుల శిక్షణకు అవసరమైన అన్ని పరికరాలు ఏర్పాటును వేగవంతం చేయాలని ఆదేశించారు. కేంద్రం నిర్వహణలో పారదర్శకత, సమర్థత పాటించాలని, నిర్లక్ష్యానికి తావివ్వొద్దని హెచ్చరించారు. విద్యార్థుల శిక్షణకు అవసరమైన అన్ని సదుపాయాలు వేగవంతం గా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ప్రిన్సిపల్ బిక్షపతి పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి పాఠశాలలో మూడు నెలల ఖోఖో శిక్షణ శిబిరం ప్రారంభం

- బాలికల శారీరక మానసిక వికాసానికి క్రీడలు దోహదం
- జెండర్ స్పెషలిస్ట్ హర్షిత
- విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి
- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ




**చెన్నారావుపేట, అక్టోబర్ 7(జనంసాక్షి):** ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మూడు నెలల ఖోఖో శిక్షణ శిబిరంను ప్రారంభించినట్లు జెండర్ స్పెషలిస్ట్ హర్షిత తెలిపారు. మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని, విద్యాశాఖ అధికారి, యువజన క్రీడా అధికారి ఆధ్వర్యంలో బాలికలకు మూడు నెలల క్రీడా శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలికల శారీరక, మానసిక అభివృద్ధి కోసం ఖోఖో క్రీడా శిక్షణ కార్యక్రమం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ హర్షిత, క్రీడల ఇంచార్జ్ వీరగొని స్వప్న శిక్షణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడుతూ బాలికలకు చదువుతోపాటు క్రీడలలో ఉన్న ఆసక్తిని కూడా వెలికి తీయడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లాలోని 20 పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థినుల ఆసక్తులను బట్టి వాలీబాల్, కోకో, కబడ్డీ లాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ మూడు నెలల తర్వాత జిల్లాస్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చదువుతోపాటు ఆటలలో కూడా ముందుండాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ ప్రతి అమ్మాయి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రీడల ద్వారా మానసిక వికాసం శారీర వికాసం పెంపొందుతుందని, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక పథకాలను సాధించారని తెలిపారు. ఖోఖో పోటీల్లో అత్యుత్తమ శిక్షణను పొంది రాష్ట్ర, జాతీయ స్థాయికి విద్యార్థులు ఎంపిక కావాలని సూచించారు. క్రీడల ఇంచార్జ్ వీరగోని స్వప్న మాట్లాడుతూ ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడలలో ఉత్తమ ప్రతిభను చూపుతున్నారని మూడు నెలలు ఇచ్చే శిక్షణ ద్వారా పూర్తిగా తర్ఫీదు పొందాలని రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెరుగైన ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. శిక్షణ అనంతరం ప్రతిభ కనబరిచిన బాలికలకు సర్టిఫికెట్లు, బహుమతులు, మరియు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత , శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, బి.రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు



**సారంగాపూర్, అక్టోబర్ 7(జనంసాక్షి):** కొమరం భీమ్ 85 వర్ధంతిని పురస్కరించుకొని సారంగాపూర్ మండల కేంద్రంలోని గిరిజనులు ఆదివాసులు స్వర్ణ గ్రామ ప్రయాణ ప్రాంగణంలో మంగళవారం కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడు లేని విధంగా కొమరం భీం వర్ధింతిని రాష్ట్ర పండుగ గుర్తించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన గ్రామ ప్రజలు నాయకులు ఆదివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 7(జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని కుందేల్ పహాడ్ గ్రామం లో మంగళవారం కొమురం భీం 85వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆదివాసి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి జై జంగల్ జై జమీన్ అను నినాదం తో నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన ఘనత కొమరం భీమ్దే అన్నారు ఆదివాసి గుండెల్లో చెరగని ముద్ర వేసి ఆదివాసీలకు. మార్గ దర్శకుడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కురం హన్మంత్ శంకర్ సార్ తిరుపతి. సోము మడావి హనుమంత్. టెకం మాధవరావు. పెందుర్ నరేందర్ మెస్రం రమేష్ బీంరావు జంగు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



**బెల్లంపల్లి, అక్టోబర్ 7, (జనంసాక్షి):** ఆటోలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రయాణికునికి తిరిగి సెల్ ఫోన్ అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు ఆటో డ్రైవర్ మంచర్ల శేఖర్. మంగళవారం బెల్లంపల్లి పట్టణం నుంచి కన్నెపల్లి మండలం మెట్టుపల్లి వెళ్లే ఆటోలో మార్గం మధ్యలో పోలంపల్లి స్టేజి వద్ద ఆటో దిగి వెళ్లిపోయిన ప్యాసింజర్ 26వేల విలువగల సెల్ఫోన్ ఆటోలో పడేసుకుని వెళ్లిపోయాడు. కన్నెపల్లి స్టేజ్ వద్ద గమనించిన ఆటో డ్రైవర్ మంచర్ల శేఖర్ అదే మార్గంలో వస్తున్న ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ కు సెల్ఫోన్ అందజేశారు. సెల్ ఫోన్ కు సంబంధించిన వ్యక్తిని గుర్తించి సెల్ఫోన్ అతనికి అందజేశారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్, కమిటీ సభ్యులు కన్నెపల్లి మండలం మెట్ పల్లి ఆటో డ్రైవర్ మంచెర్ల శేఖర్ ను అభినందించారు. రోడ్డుపై కానీ, ఆటోలలో ఎవరైనా వారికి సంబంధించిన సెల్ ఫోన్లు లగేజ్ లు ఆటోలలో మర్చిపోయినట్లయితే, మర్చిపోయిన వ్యక్తులకు ఆటో యూనియన్ ద్వారా మరిచి పోయిన వస్తువులు అందజేస్తున్నందుకు బెల్లంపల్లి, నియోజకవర్గ ఆటో డ్రైవర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ**

**కాటారం అక్టోబర్ 7(జనంసాక్షి):** మంగళవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు మరియు ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిడివోలు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాన్గులకు ర్యాంపు, మూడు చక్రాల సైకిళ్ళు అందుబాటులో ఉంచేలా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి నోడల్ అధికారిగా



ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎంపిడిఓ బాబు, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాన న్యాయమూర్తి పైదాడి హేయనీయం

- **తొర్రూర్ బార్ అసోసియేషన్ తీవ్ర ఖండన**

**తొర్రూరు సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై రాకేష్ కిషోర్ అనే న్యాయవాది బూటు విసరడం అత్యంత హేయనీయమైన, దారుణమైన సంఘటనగా తొర్రూర్ బార్ అసోసియేషన్ ఖండించింది. ఈ నేపథ్యంలో, న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి, కోర్టు ప్రాంగణం నుండి టీచర్స్ కాలనీ వరకు, తిరిగి కోర్టు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు "భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి అంటే భారత రాజ్యాంగంపై దాడి" అంటూ ముక్తకంఠంతో నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. న్యాయవాదులు మాట్లాడుతూ, "ఇది కేవలం ఒక వ్యక్తి చర్య మాత్రమే కాదు, అతడి వెనుక అసాంఘిక శక్తులు ఉండి ఉంటాయని మేము భావిస్తున్నాం. అలాంటి శక్తులను గుర్తించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి నీచకార్యాలకు సాహసించకుండా ఉండేలా ప్రభుత్వం, న్యాయవ్యవస్థ తగిన చర్యలు తీసుకోవాలి"



అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆర్కే ఘనపురం, జనరల్ సెక్రటరీ అశోక్ మైలపాక, ట్రెజరర్ మాదగాని నాగరాజు, న్యాయవాదులు ప్రవీణ్ రాజు, రఘురాం రెడ్డి, బానోత్ లాలు, బండపల్లి వెంకన్న, మధుసూదన్ వల్లపు, భాస్కర్ జెల్ల, ఎల్లేష్ మిడతపల్లి, శ్రీధర్ పెరుమాండ్ల, వెంకటేశ్వర్లు బాసిపంగు, గౌస్ తలారి, దరావత్ నాగేష్, తాటికొండ కృపావతి, చంద్రయ్య బసనబోయిన, ప్రవీణ్ యాసారపు, సంతోష్ గూగులోత్, కుమార్ బొర్రా, గురువేణు, రమేష్ బంగారు, రాజు గంధం , క్లర్క్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీక కొమురం భీమ్..
## తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్07,(జనంసాక్షి):** ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు కొమరం భీమ్ జయంతి, వర్ధంతి రోజులను రాష్ట్రవ్యాప్తంగా సెలవు దినాలుగా ప్రకటించాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మల్ పట్టణంలోని కొమురం భీం విగ్రహాలకు, డిటిడిఓ కార్యాలయంలోని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వెంకగారి భూమయ్య, కొమరం భీమ్ పోరాటం 'జల్ జంగల్ జమీన్' నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా సాగిందని గుర్తు చేశారు. ఆయన పోరాటం అణగారిన వర్గాల స్వయంపాలన, స్వాభిమానం కోసం సాగిన చరిత్రాత్మక ఉద్యమమని, ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి నిరంతరం స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. కొమరం భీమ్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.., నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివాసి మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కొమరం భీమ్ ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడుసం గోవర్ధన్, ఆదివాసి నాయకులు మంద మల్లేష్, సూరపు సాయన్న, బోసాని రాజేశ్వర్, రాజుల నారాయణ, అజ్గుల్ సాయినాథ్, అత్రం రాజు, తొడుసం శంభు చెంచు రామకృష్ణ, సూరపు భోజన్న, సాకి నరసయ్య, జుగునాక సౌజన్య, ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపుల కోసం దరఖాస్తులు చేస్తున్న లబ్ధిదారులు

- **ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గూడూరు సీఐ ఎన్. బిక్షపతి**



**గూడూరు,అక్టోబర్07 (జనంసాక్షి):** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూర్ పరిధిలో లబ్ధిదారులు వైన్స్ షాపుల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్.బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2025- 2027 పాలసీ లో 12 మద్యం షాపులు ఉన్నాయని,వీటిలో గూడూరు, కొత్తగూడ,గంగారం లలో 6 వైన్ షాపులు ఏజెన్సీ షాపులు కాగా,కేసముద్రం,ఇనుగుర్తి, గుండెంగ, గ్రామాల్లో 6 వైన్ షాపులు ఉన్నాయని,వీటిలో కేసముద్రంలో ఒక షాపు జనరల్ ఎస్టీ సామాజిక వర్గంకు, ఒక షాపు ఎస్సీ సామాజిక వర్గంకు రిజర్వ్ కాగా,ఇనుగుర్తి లోని వైన్ షాపు ఎస్సీ సామాజిక వర్గంకు రిజర్వు కాగా,మిగతా మూడు షాపులు జనరల్ కేటగిరీకి చెందినవి అని అన్నారు. ఈ షాపులకు గాను సెప్టెంబర్ 26 న,గెజిట్ నోటిఫికేషన్ విడుదల కాగా,మహబూబాబాద్ ఐడిఓ సి,కాంప్లెక్స్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అయన తెలిపారు. అదేవిదంగా మంగళవారంఈనెల 7న కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గెజిట్ నెంబర్ 48 షాపు కు మద్ది చంద్రకళ, నిజాంపేట్ దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

- పాల్గొన్న జిల్లా కలెక్టర్



**నిర్మల్ బ్యూరో,అక్టోబర్7(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రామాయణాన్ని రచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి రచనల్లోని విలువలను అందరూ పాటించాలని తెలిపారు. ఈ జయంతి వేడుకలలో ఆర్డీవో రత్నకళ్యాణి,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్,డీఆర్డీవో విజయలక్ష్మి,మత్స్యశాఖ ఏ.డి రాజానర్సయ్య, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి,మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్,ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.


## రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 07 (జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మోతె రాజలింగు అన్నారు. ఈ మేరకు మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన దారులు, అంతర్గత రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలకు, వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా గుంతలను పూడ్చాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో దాసరి స్వరాజ్యం, సప్పిడి రాజయ్య ఉన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 7, (జనంసాక్షి):** పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రత్నం తిరుపతి, నేతకాని సంఘం రాష్ట్ర నాయకుడు నర్సయ్య మాట్లాడుతూ గత 50 ఏండ్ల నుండి భూమిని నమ్ముకొని పోడు వ్యవసాయం చేస్తున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి అని కోరారు. ప్రభుత్వం జీవో 49ను రద్దు చేసి గిరిజనేతరులపై అటవీశాఖ వేధింపులు, అక్రమ కేసులు ఆపాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీశాఖ అధికారులు ఆదివాసీ గిరిజన దళితుల పైన పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయాలని కోరారు. జిల్లాలోని వేమనపల్లి, జైపూర్, నెన్నెల, బీమిని మండలాల్లో ప్రభుత్వ భూమిని ఏండ్ల తరబడి సాగుచేస్తున్న దళిత గిరిజనులకు, అన్ని వర్గాల నిరుపేదలందరికీ వ్యవసాయ భూముల పైన హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకోవాలి అన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజం, నర్సయ్య, తిరుపతి, భీమయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.



# సీజేఐ గవాయిపై దాడి న్యాయవాదిని ఉరితీయాలి

- ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు, రాజ్యాంగంపై దాడి
- మతోన్మాద శక్తులను తిప్పికొట్టాలి
- డిఎస్పి మైదం రవి, డిబీఎఫ్ చుంచు నరేష్



**ఆత్మకూర్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచేవిధంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ ను బహిరంగంగా ఉరితీయాలని ధర్మ సమాజ్ పార్టీ(డిఎస్పీ) జిల్లా కన్వీనర్ మైదం రవి మహారాజ్,దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో డిబీఎఫ్, డిఎస్పీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. సనాతన హిందూ ధర్మం పేరుతో ఒక మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్‌పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ చర్యను ఖండించారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపై జరిగిన దాడిగా వారు పేర్కొన్నారు. ఈ ఘటన వెనుక హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోందని సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచిపోషిస్తోందని,సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే వీరు,రాజ్యాంగ విలువలను త్రొక్కేస్తున్నారని ఇది దేశ ప్రజలకు సిగ్గుపడే విషయమన్నారు. సీజేఐ గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త అని అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితులు, వెనుకబడిన వర్గాలపై ఉన్న ద్వేషానికి ప్రతీకగా అభివర్ణించారు. దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి భారత పౌరుడు దీనిపై స్పందించాలని మైదం రవి,చుంచు నరేష్ పిలుపునిచ్చారు. ఈ ఘటనపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి,హెూం మంత్రి తక్షణమే స్పందించాలని వారు అన్నారు. నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలి అని అన్నారు. దేశంలో మను ధర్మాన్ని తిరిగి స్థాపించాలన్న కాషాయ శక్తుల కుట్ర కొనసాగుతోందని,రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలిచి కుట్రలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,డిబీఎఫ్ జిల్లా నాయకుడు మోరే ఐలయ్య,నాయకుల సంగే నాగరాజు, ప్రభాకర్,తంగెళ్లపెల్లి మహేందర్, కొమ్ము చిన్ని,జన్నారపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో శాస్త్రవేత్తలుగా అడుగులు

- జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్



**నర్సంపేట అక్టోబర్ 7 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో మంగళవారం ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు ఆధ్వర్యంలో పీఎం శ్రీ స్కూల్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లైన నర్సంపేట మరియు కొండూరు టీచర్లకు డిజిటల్ కంటెంట్ తో త్రీడి మోడల్ పరికలాలలో విద్యాబోధనకు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా సైన్సు అధికారి డా.కట్ల శ్రీనివాస్, మండల విద్యా అధికారి కోర్ర సారయ్య లు పాల్గొని మాట్లాడుతూ ఈ శిక్షణలో డిజిటల్ కంటెంట్ తో త్రీడీ మోడల్ లో విద్యా బోధనకు గాను ఏ ఆర్ .విఆర్. (ఆర్గుమెంటల్ వర్జినల్ రియాలిటీ) హెడ్సెట్ పరికరాలను తలకు ధరించి రిమోట్ సహాయంతో గణితం,ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, ఇంగ్లీష్ టీచర్లకు శిక్షణలో అభ్యాసన చేయడం జరిగింది ఆయన పేర్కొన్నారు. తలకు ధరించే ఈ పరికరం బోధనలో ఆరోగ్యంలో ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలుగా ప్రత్యేక బీన్ బాగ్స్ ఏర్పాటు చేసి సమయపాలన పాటిస్తూ బోధించాలని తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ బోధన వల్ల నేటి సైన్స్ పట్ల అవగాహనతో ప్రతి విద్యార్థి శాస్త్రవేత్త ల మార్గంలో అడుగులు వేయవచ్చని అన్నారు. ఈ పరికరంలో ప్రపంచవ్యాప్తంగా విహారయాత్రలు ఈఫిల్ టవర్ మరికొన్ని ప్రయోగాత్మక దృశ్యాలతో చారిత్రక కట్టడాల నిర్మాణ చరిత్రలతో సమయాన్ని పొదుపు చేస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకొంటు ప్రతి విద్యార్థి తన జీవితంలో మంచి గొప్ప లక్ష్యాలను చేరుకునే విధంగా త్రీడీ మోడల్ బోధన ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో నర్సంపేట పీఎం శ్రీ గర్ల్స్ స్కూల్ మరియు కొండూరు పాఠశాలకు కి మాత్రమే 25 చిన్న ట్యాబు లు,10 3 డి పరికరాలు, ఒక పెద్ద ట్యాబు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బి రాజేష్. బి సురేష్ కుమార్. ఎస్ వాణి. ఎం రాజేందర్ రెడ్డి .ఎం రమేష్. ఎస్ స్వరూప లు పాల్గొన్నారు. టెక్నీకల్ అసిస్టెంట్‌గా ఈ. సుధీర్. జిల్లా విద్యాశాఖ వరంగల్ నుండి హాజరయ్యారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొమురం భీమ్ వర్ధంతి



**బైంసా,అక్టోబర్07,(జనంసాక్షి):** గోపాల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొమురం భీమ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రఘునాథ్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన వీరుడని జల్ జంగల్ జమీన్ కోసం ఎన్నో గెరిల్లా పోరాటాలను చేసి ఆదివాసి హక్కుల సాధన కు పోరాటం చేసి తన ప్రాణాలను సైతం పనంగా పెట్టినవారిని అన్నారు. తన పోరాటంతో అడవి బిడ్డల దారి చూపి అడవి సూర్యుడు అయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా భీమ్రావు, డా,, పి జి రెడ్డి, యు రవికుమార్,,, శంకర్, గుంత సుధాకర్,, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఆరె రాజు, ఓం ప్రకాష్ సంతోష్ కుమార్ ,కల్పనా నహీదా, దివ్య రామ్మోహన్, సురేందర్ ,కిషన్ రాజయ్య, శ్రావణ్య ,అర్షియ ,వహీద్ ఇర్ఫాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, అక్టోబర్ 7, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో మంగళవారం ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెన్నెల మండల కేంద్రంలోని భక్తంజనేయ స్వామి ఆలయంలో వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వాల్మీకి మహర్షి రాసిన రామాయణ విశిష్టతను భవిష్యత్తు తరాలు పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథి నెన్నెల పంచాయతీ కార్యదర్శి సురేష్, వాల్మీకి బోయ కులస్తులు అబ్బర్ల రాజు, ముస్కె రాము, ముస్కె లక్ష్మణ్, మీనుగు చిన్నన్న, బండి రాకేష్, గుజ్జుల బానేష్, గోగు రాజు, అబ్బర్ల శ్రీశైలం, సాయి, వెంకటేష్, అంజి, పల్ల నరేష్, ముస్కె రాజేష్, సంతోష్, బానేష్, శ్రీధర్ పాల్గొన్నారు.



## డోకా కార్డ్ బాకీ కార్డ్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు



### మండల బీజేపీ అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ

శాయంపేట, అక్టోబర్ 7 (జనం సాక్షి)భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మండల కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ..రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజల ఓట్లను దోచుకోవడం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డోకా కార్డ్ మరియు బాకీ కార్డ్ పేరుతో కొత్త రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయన్నారు.ప్రజల నిజమైన సమస్యలను పక్కనపెట్టి, తప్పుడు హామీలతో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల భావోద్వేగాలతో ఆడుకుంటూ, నమ్మకాన్ని మోసం చేస్తోందన్నారు. గతంలో ఇచ్చిన రుణమాఫీ, గృహనిర్మాణం, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఉద్యోగాల వంటి వాగ్దానాల్లో ఒక్కటీ నిలబెట్టుకోలేకపోయిందని మండిపడ్డారు.ఇప్పుడు డోకా కార్డ్ పేరుతో మరోసారి ప్రజల మనసులను గెలుచుకోవడానికి కొత్త నాటకం మొదలుపెట్టిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి అంటే కేవలం ఓట్లు పొందే ప్రలోభాలు మాత్రమే అని వ్యాఖ్యానించారు.సంద్రం ఇచ్చిన నిధులను కూడా సరైన విధంగా వినియోగించకపోవడం వల్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల సమస్యలు కాదు, కుర్చీ రాజకీయాలే ముఖ్యమైనవి అని అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ప్రజల అభివృద్ధి కన్నా కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.బాకీ కార్డ్ అనే పేరుతో మరోసారి ప్రజల నమ్మకాన్ని దోచుకోవాలని చూస్తోందని అన్నారు.రైతు, విద్యార్థి, నిరుద్యోగి, కూలి ు ప్రతి వర్గం మోసపోయిందని, బీఆర్ఎస్ పాలన ప్రజా విసుగుకు దారి తీసిందని పేర్కొన్నారు.నిధుల పంపకంలో అవినీతి, ప్రాజెక్టులలో జాప్యం, స్థానిక అభివృద్ధిలో నిర్లక్ష్యం ఇవన్నీ బీఆర్ఎస్ వైఫల్యాలే అన్నారు.ప్రజల కష్టాలపై రాజకీయ లాభం పొందాలనే పార్టీ లక్ష్యం తప్ప ప్రజా సేవా దృక్పథం లేదు అని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పాలన అంటే అవినీతి, అసమానత, ఆడంబరమే అని అన్నారు. నిజాయితీతో కూడిన పరిపాలనకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు భూతం తిరుపతి, మామిడి విజయ్, జిల్లా సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్, వనం దేవరాజ్, గడ్డం యణ, యువమోర్చా జిల్లా నాయకులు లడే శివ, కొత్తపెల్లి శ్రీకాంత్, బత్తుల రవి తదితరులు పాల్గొన్నారు .

# పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయాలి



### వరంగల్ ఎంపీ కడియం కావ్య

### పురావస్తు శాఖ అధికారులతో ఎంపీ సమీక్షసమావేశం

వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 07 (జనం సాక్షి) వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని తన కార్యాలయంలో పురావస్తు శాఖ అధికారులతో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ పురావస్తు శాఖ అధికారులకు ఎంపీ సూచించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కళ్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్ఠాపన, శ్రీ భద్రకాళి ఆలయం, చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధి తో పాటు, భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు పైలెట్ ప్రాజెక్టు కింద పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని శంబుని గుడి, గణపేశ్వర స్వామి దేవాలయం (కోటగుళ్లు), ఏకవీర/ఎ ల్లమ్మ ఆలయం, రెడ్డి గుడి దేవాలయం, త్రికూట దేవాలయాలు, కోటబురుజులు (ద్వారాలు), సర్వాయ్ పాపారాయుడు కోట, పాండవులు గుట్ట, సర్వతోభద్ర టెంపుల్,వేణుగోపాల స్వామి దేవాలయం,పద్మాక్షి ఆలయం, పంచకూటాలయాలను ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియాకు కేటాయిస్తే ఆలయాల అభివృద్ధి మరింత జరుగుతుందని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లానని ఎంపీ తెలిపారు. అనంతరం పురవస్తు శాఖ అధికారులు, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి వేయి స్తంభాల ఆలయాన్ని ఎంపీ డా. కడియం కావ్య స్వయ ంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్కియాలజిస్ట్ సూపరింటెండింగ్ నిహిల్ దాస్, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ రోహిణి పాండే, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలి - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు సెప్టెంబర్ 7 ( జనం సాక్షి)తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు.మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువనాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకమైనవి. ప్రతి గ్రామంలో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేయాలి. ప్రజల్లోకి వెళ్లి పార్టీ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా వివరించాలి, అని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, పేదల సంక్షేమం %-% ఇవే కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతలు. ఈ ప్రభుత్వ అభివృద్ధి తీరును ప్రజలకు తెలియజేసి, పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడమే మనందరి లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మండల స్థాయి నాయకులతో ఎన్నికల వ్యూహాలపై చర్చించి, బూత్ స్థాయిలో పార్టీ బలపరచడం, ఓటర్ సంప్రదింపు కార్యక్రమాలు, ప్రచార పద్ధతులపై మార్గదర్శకాలు అందించారు సమావేశంలో తొర్రూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువనాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




వరంగల్, ప్రతినిధి, అక్టోబర్ 7(జనం సాక్షి):వరంగల్ ఎను మాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదా ములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికా రులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



భూపాలపల్లి, అక్టోబర్ 7 (జనం సాక్షి):భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాల యంలో నిర్వహించినటువంటి ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ కవీంద్ర ముఖ్య అతిథి గా విచ్చేసి, ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు. ఇంచార్జ్ జీయం మాట్లాడుతూ ... భారతీయ సాహిత్యానికి, సనాతన సంస్కృతికి మహర్షి వాల్మీకి చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. శ్రీమద్రామాయణ మహాకావ్యాన్ని రచించి, ధర్మం, నీతి, సత్యవంతత వంటి విలువలను కాలాతీతంగా మానవ సమాజానికి అందించిన వాల్మీకి ఋషి స్ఫూర్తిదాయకుడని గుర్తుచేశారు. మనం వాల్మీకి మహర్షి ఆచరణలో చూపిన నిర్మల జీవితం, సమగ్రత, ధర్మబద్ధత వంటి గుణాలను మన జీవనంలో ఆచరించాలన్నారు. ఆయన రచనలలోని సందేశాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, న్యాయం పరిరక్షణకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు జోతి ,పోషమల్లు, రాజేశ్వర్ ,ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ జి.రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిజెఐ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్



ములుగు,అక్టోబర్07(జనం సాక్షి):దేశ చరిత్రలో ఇది ఒక చీకటి రోజు, ఒక గౌరవప్రదమైన స్థానంలో కూర్చున్నటువంటి రాజ్యాంగం కల్పించిన హక్కుతో న్యాయం ధర్మం వైపు నడుస్తున్న టువంటి వ్యక్తి సిజెఐ గవాయ్,అలాంటి గౌరవప్రదమైన వ్యక్తిపై దాడి చేయటం అనేది మా మనసును ఎంతో కలిచివేసింది.ఇలాంటి దాడులు బెదిరింపులు తమ మీద ఎలాంటి ప్రభావితం చెయ్యలేవని ధైర్యంగా ప్రకటించడం అనేది యావత్ భారతదేశం అంతా తలెత్తుకోవాల్సిన మాట,సిజెఐ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిని వారి వెనకున్న శక్తులని తగిన బుద్ధి చెప్పి భవిష్యత్తులో మళ్లీ ఎవరిపైన ఎలాంటిది పునరావతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గౌరవప్రదమైన స్థానంలో కూర్చున్నటువంటి వారికి జ్యుడీషియల్ సేఫ్టీ సెక్యూరిటీ ఎంతో ముఖ్యమని సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్ ఆవేదన వ్యక్తం చేసినారు.

## కాంగ్రెస్ బాకీ కార్డు వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

### స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి



ఏటూరునాగారం,అక్టోబర్ 07 (జనంసాక్షి).మండలం లోని బిఆర్ఎస్ కార్యకర్తల సమావే శంలో జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడు తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవెయ్యాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ నిర్ణయించనున్న జడ్పిటిసి, సర్పంచు, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి, కెసిఆర్ కేటీఆర్ కి బహుమతిగా ఇవ్వాలని కోరారు.

## లక్ష్మీదేవిపేట మూడోసారి గౌడ సంఘం అధ్యక్షునిగా గట్టు శంకర్ గౌడ్



**ములుగు/వెంకటాపూర్,అక్టోబర్ 7(జనం సాక్షి):**వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గౌడ సంఘం అధ్యక్షునిగా గట్టు శంకర్ గౌడ్ మూడోసారి ఎన్నిక య్యారు.మంగళవారం లక్ష్మీదేవి పేట గ్రామంలో నల్లగుంట, బూరుగుపేట, లక్ష్మీదేవి పేట గ్రామాలకు చెందిన గౌడ కులస్తుల సమక్షంలో ఎన్నికలు జరిగాయి.శంకర్ గౌడ్ వరుసగా మూడోసారి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా మెరుగు మల్లయ్య,కార్యవర్గ సభ్యులుబుర్ర సదానందం, మామిండ్ల సంపత్, చిర్ర హరీష్,బుర్ర అశోక్,చిర్ర గణేష్,వీరగాని రమేష్,పెరుమండ్ల విక్రమ్,కొండ తిరుపతి, కారుపోతుల చిన్న రాజు,కొండ శంకర్,జనగాం రవీందర్,కాసగాని ఓదెలు తదితర సభ్యులు ఉన్నారు.

## సిజెఐ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** ఆత్మకూర్ మండల కేంద్రంలో విశ్వరత్న సమాజ నిర్మాణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెండేల బిక్షపతి మాట్లాడుతూ సి జె ఐ గవాయ్ పై దాడి, రాజ్యాంగంపై దాడినే దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్ పై మనువాధ ముసుగులో ఉన్న లాయర్ రాకేష్ కిషోర్ దాడి చేయడం మూమ్మాటికి భారత రాజ్యాంగం పై చేసినదాడిగాపరిగణించాలని,మానవ మృగంపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. బిజెపి పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయింది, సాక్షాత్తు మన దేశ సుప్రీంకోర్టుఉన్నతన్యాయస్థానంలో మనువాధ గుండా అయిన రాకేష్ కిషోర్ దాడికి ప్రయత్నించడం యావత్ భారతదేశం మొత్తం సిగ్గుతో తలదించుకోవాలన్నారు .న్యాయవ్యవస్థలో సైతం కుల రక్కసి తాండవీస్తూ బూసలు కొడుతూనాట్యం చేస్తుందని, కులరక్కసిని కుక్కటి వేళ్ళతో పెకిలించి, ఈ మనువాధ వ్యవస్థకు ఘోరికట్టాలన్నారు. కాషా యికరణ పేరుతో కొన్ని శక్తులు అరచాకాలు చేస్తూ,మతాన్నిపెంపోందిస్తుంది. మనువాధి రాకేష్ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు.
పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని మనువాధుల చేర నుండి రక్షించుకోవాలన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి అమానుష చర్య



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 07(జనం సాక్షి):**భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గావాయి మీద సుప్రీం కోర్టు ఆవరణలో బూటుతో దాడి చేయడం అమానుష చర్య, ఈ ఘటన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన ఘటన కాదు ఇది రాజ్యాంగం మీద న్యాయ వ్యవస్థ మీద ప్రజాస్వామ్యం పై జరిగిన దాడిగా భావిస్తున్నాం అని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగ్గులోత్ కిషన్ నాయక్ అన్నారు. భారతదేశానికి దిశా దశ న్యాయవ్యవస్థ అందించే చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగిందని సామాన్య మధ్యతరగతి వర్గాల కు పీడిత శ్రామిక వర్గాలకు న్యాయం ఎక్కడ జరుగుతుంది బేషరతుగా అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కోర్టు నుండి బహిష్కరిం చాలన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలో హక్కులను సక్రమంగా అమలు చేయక రాజ్యాంగం కాలరాస్తూ సనాతన ధర్మాన్ని ప్రోత్సహిస్తూ రాజ్యాంగ విలువలను కాలరాయడం శోచనీయం ప్రజాస్వామ్యము రక్షించుకొనుటకు అమలు కోసం పోరాటం చేయాలని ప్రజాస్వా మ్యవాదులు మేధావులు ఖండించాలని కిషన్ నాయక్ డిమాండ్ చేశారు.

## మహనీయులు వాల్మీకి మహర్షి జీవితం నేటి తరానికి ఆదర్శం

**వరంగల్: ప్రతినిధి, అక్టోబర్ 7(జనం సాక్షి):**మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా వారి మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించవచ్చు అనడానికి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శం మని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వరంగల్ కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు.వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

### అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

### జిల్లా అదన కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 07(జనంసాక్షి).**2025 – 26 ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో,ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి తెలిపారు.
మంగళవారం తాడ్వాయి రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులందరూ టార్పాలిన్ కవర్లు ఎక్కువగా ఉంచుకోవాలన్నారు. ఐకెపి, సమ భావన సంఘాల సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా జిల్లాలో సుమారు 175 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీ లో పొందుపరచాలన్నారు. కొనుగోలు రవాణా, డ్రై మిషన్, ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మ్యాచ్చర్స్, ఆటోమేటిక్ జాలి మిషన్లు, ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస%తీ% వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్యాడి సెంటర్లను శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపేవిధంగా ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డీఓ శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమురంభీం 85వ వర్ధంతిని ఘనంగా జరుపుకోవాలి



**గంగారం అక్టోబర్ 7 (జనం సాక్షి)**కొమురం భీం ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుత ఆసిఫాబాద్ జిల్లాలో కరిమేరి మండలం, సంకెపల్లి గ్రామంలో 1900 సం, లో జన్మించాడు. చిన్నతనం నుండి ధైర్య సాహసాలు ప్రదర్శించేవాడు. పటేల్, పట్వారిలు, వ్యాపారాలు, జంగ్లాతోలు, గోండులపై చేస్తున్న దౌర్జన్యాన్ని, మోసాలను చూసి మండిపడే వాడు. ఎక్కడిపోయి అడవి కొట్టి పోడు వ్యవసాయం చేసిన ఈ భూములు మావని, కొంతమంది సేట్లు, జంగ్లాతోళ్లు అడ్డుతిరిగేవారు. వీటన్నింటిని చూసిన కొమురం భీం వీటిని ఎదిరించాలంటే మన అందరం ఐక్యం కావాలని 12 గ్రామాలను సంఘటితం చేసి సంప్రద ాయ ఆయుధాలను చేత పట్టి తిరగబడితేనే మనం జీవించగలమని, నైజాం రాజ్యాన్ని కి వ్యతిరేకంగా 12 గ్రామాలకు రాజ్యాధికారం కావాలని, అటవిపై పూర్తి హక్కు ఆదివాసులకే ఉండాలని జల్ – జంగిల్– జమీన్ మాదేనని, మా ఊళ్ళో మా రాజ్యమే ఉండాలని తుపాకి చేత పట్టి 1935 నుండి 1940 సం,రాల వరకు పోరాడి 1940 సం, లో అశ్వయుజ శుద్ధ పౌర్ణమి రోజున జోడేన్ ఘాట్ కొండల్లో నిజాం పోలీసులకు, భీమ్ దళాలకు మధ్య జరిగిన హోరా హోరి పోరాటంలో భీం వీరమరణం చేందాడు. వీరితో పాటు మిగిలిన ఆదివాసి వీరులను కాల్చి వేసింది నిజాం ప్రభుత్వం. తుడుం మోతలతో దద్దరిల్లిన జోడేన్ ఘాట్ కొండలు మౌనంగా కన్నీరు కార్చాయి. ఒక ఆదివాసి విప్లవ జ్వాల ఆరిపోయింది. కొమరం భీం ఆశయ సాధనకై పోరాడ తామని అడవి బిడ్డలు ప్రతిజ్ఞ చేశారు. కొమరం భీమ్ స్ఫూర్తిని ఆదర్శంగా మనమందరం హక్కులు, చట్టాల అమలు కోసం పోరాడాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో హాజరైన వారు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, భూర్క యాదగిరి, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులుసువల్లపాక వెంకటరత్నం, ఉద్యోగ సంఘం నాయకులు ముడిగ రామచందర్, చుంచ శ్రీనివాస్, చుంచ, మహేందర్, యాప ప్రశాంత్, వెంకన్న, పీసా మొబిలైజర్ పరిషక వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, అక్టోబర్ 7 (జనంసాక్షి)**మండలంలోని గోపాలపురం గ్రామానికి చెంది న నీలం శంకర్ పెరాలసిస్ తో బాధపడుతుండగా, విషయం తెలుసుకున్న సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్, కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ గ్రామా నికి వెళ్లి బాధిత ప్రిన్సిపాల్ నీలం శంకర్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ట్రస్ట్ తరఫున 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ సంఘమిత్ర ట్రస్టు తరుపున నిరుపేద విద్యార్థులకు, లెక్చరర్స్ కు అత్యవసర సమయాలలో ఆర్థిక సహాయం అందించడానికి సంఘమిత్ర ట్రస్టు ముందుంటుందని తెలిపారు. గతంలో సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్ గా 2021/ 2022 అకాడమిక్ ఇయర్ లో పనిచేసి, విద్యార్థుల మన్ననలను పొందారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల తల్లిదండ్రులారా తస్మాత్ జాగ్రత్త



**అక్టోబర్ 7 (జనంసాక్షి )**సెల్ ఫోన్ వాడకం వల్ల పిల్లలు చదువుకు దూరం అవుతుంద్రు .ఆటపాటలకు దూర మవుతుంద్రు. అనా రోగ్య పాలవుతు ంద్రు. మెదడు చురుకుదనం తగ్గడం. విపరీతమైన కోపానికి గురి కావడం ఆవేశం పెరగడం అనర్థాలకు లోను కావడం. క్షణకాల ఆవేశానికి లోనవ్వడం. మాట వినకపోవడం. చెడు అలవాట్లకు వ్యసనాలకు అలవాటు పడడం మొత్తానికి పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది. కచ్చితంగా 18 సంవత్సరాల వయసులోపు పిల్లలకు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్ ఇవ్వద్దని ఆత్మకూరు మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పథకంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ. -స్థానికంలో టిఆర్ఎస్ పార్టీ గల్లంతు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి.



**చిట్యాల, అక్టోబర్ 7 (జనంసాక్షి)** స్థానిక పోరులో టిఆర్ఎస్ పార్టీ గల్లంతు అవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు .ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ డోకా కార్డును ఆవిష్కరించి, పలు షాపులలో టిఆర్ఎస్ పార్టీ డోకా కార్డును అందజేసి మాట్లాడారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలల సమయంలో ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. గత టిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దోపిడీ చేసి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి, అప్పుల రాష్ట్రంగా అప్ప జెప్పారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ,ఉచిత కరెంటు 200 యూనిట్లు, ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచి, విద్యార్థులకు ఫీజు రీయంబర్మెంట్ అందించి, ప్రతి గ్రామంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తూ, నిరుద్యోగులకు 78 వేల ఉద్యోగాలను అందించి, ధరణిని పాతివేసి భూభారతిని తీసుకొచ్చాం. అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులను గుర్తించకుండా టిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని, నిరుద్యోగులకు 3000 నిరుద్యోగ భృతి, 10 ఏళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రజలను మభ్య పెట్టారు .డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందనె భయంతో టిఆర్ఎస్ పార్టీ ఊళ్ళు తిరుగుతూ ప్రజలకు మాయమాటలు చెబుతూ తమ ఉనికిని, తమ పార్టీని కాపాడుకోవడానికి ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక పోరులు టిఆర్ఎస్ పార్టీ గల్లంతవుడు ఖాయమని కాంగ్రెస్ జెండా ఎగరడం తధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీకృష్ణ, మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కామిడీ రత్నాకర్ రెడ్డి, దొడ్డికిష్టయ్య, చిలుకల రాయకొమురు, మూల శంకర్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, గడ్డం కొమురయ్య, అల్లకొండ కుమార్, ఆకుల ఆదిరెడ్డి, ఆకుల రవీందర్, అంకం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 07 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధ న పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు- కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపిం చుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్,మహేష్, కృష్ణ ఆలయ ధర్మకర్తలమండలిసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## హామీలు ప్రజలకు వివరించేందుకే బాకీ కార్డు

## బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్



**జయశంకర్ భూపాల పల్లి బ్యూరో, (జనం సాక్షి):**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెం టనే అమలు చేయా లని, లేనట్లయితే రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని సెగ్గంపల్లి, గడ్డిగానిపల్లి లో బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు కటకం జనార్దన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జనార్ధన్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్నా, హామీలను అమలు చేయలేదన్నారు. ఇచ్చిన అనేక హామీలు నెరవేర్చనందున ప్రజలకు వివరిస్తూ చైతన్యం తీసుకురావడం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధమయ్యారని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే బజారుకు ఇడుస్తామని ప్రజలు వాపోతున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా భూపాలపల్లి మండలం మోరంచపల్లిలోను బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి బాకి కార్డులను పంపిణీ చేసి, ప్రచారాలను తీవ్రతరం చేశారు. ఈ కార్యక్రమంలో జంగేడు మాజీ పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ యాదవ్, బీఆర్ఎస్ లీడర్లు సెగ్గం సిద్ధు, దినేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.


# అభ్యర్థుల ప్రచార ఖర్చులు పక్కాగా నమోదు చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ప్రచార ఖర్చులను పక్కాగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ మిని సమావేశపు హాలులో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి, ప్రచార ఖర్చులకు సంబంధించి రేట్ చార్ట్ నిర్దేశించు అంశంపై డిపిఓ, ఆడిట్ అధికారులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్లఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఖర్చులను పర్యవేక్షించడానికి రేట్ చార్ట్ రూపొందించినట్లు తెలిపారు. ఈ రేట్ చార్ట్ ప్రకారం ప్రతీ ప్రచార సామాగ్రి, ఫ్లెక్సీ, పోస్టర్, ప్రచార వాహనాల అద్దె, ప్రకటనలు, ఇతర ప్రచార ఖర్చులు స్థానిక రేట్ల ఆధారంగా అభ్యర్థుల ఖర్చులో జమ చేయబడతాయని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు, పార్టీలు ఎన్నికల ప్రక్రియకు సహకరించి, సమయానికి అనుమతులు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఆడిట్ అధికారి మానస, డిపిఓ శ్రీలత, డిపిఆర్ఓ శ్రీనివాస్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రింటర్స్అండ్పబ్లిషర్స్,ఫ్లెక్సీప్రింటింగ్యజమానులు పాల్గొన్నారు.

# ఈనెల 18 లోపు లిక్కర్ దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలి ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 07 ( జనం సాక్షి ) :**జనగామ జిల్లా పరిధిలో 50 రిటైల్ లిక్కర్ ఏ 4 దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని దరఖాస్తు చేసుకునేవారు ఈనెల 18 లోపు దరఖాస్తు చేసుకోవాలని స్టేషన్ ఘన్ పూర్ ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈలిక్కర్ దుకాణాలకు లైసెన్స్ వ్యవధి 01 డిసెంబర్ 2025 నుండి 30 నవంబర్ 2027 వరకు ఉంటుందని, 21 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు ఉన్న ఎవరైనా 03 లక్షలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు డబ్బులు తిరిగి ఇవ్వడం జరగదని అన్నారు. దరఖాస్తుదారులు జనగామ జిల్లా కేంద్రంలోని వడ్లకొండ రోడ్ లో గల ఇరిగేషన్ క్వార్టర్స్ లో ఉన్నటువంటి డిపిఈవో కార్యా లయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాల కోసం ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాల ని కోరారు.



# సైబర్ నేరాలపై రోజరి హై స్కూల్లో షీటీం అవగాహన సదస్సు

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 07 (జనం సాక్షి)** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి. సూర్యనారాయణ అన్నారు. హన్మకొండ రోజరి హై స్కూల్లో దాదాపు 100మంది విద్యార్థినిలతో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి. సూర్యనారాయణ మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై, తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీ-సేఫ్ ఆప్ ను ఉపయోగించుకోవాలని, టీ-సేఫ్ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్టైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రోసరి హై స్కూల్ హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయు లు మరియు షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, ఉమెన్ కానిస్టేబుల్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా వైద్య అధికారి మధుసూదన్



**మహా ముత్తారం అక్టోబర్ 7 (జనం సాక్షి)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య అధికారి మధుసూదన్ సూచించారు. మంగళ వారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. రికార్డులను పరిశీలించి రోగుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం ఏఎన్ఎం మరియు ఆశా వర్కర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామాలలో రోగుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ గ్రామాలలో సక్రమంగా పని చేయకపోతే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మీటింగ్ అధికారులు డాక్టర్లు ఉమాదేవి, సందీప్, ప్రమోద్ కుమార్, డిడిఎం మధుబాబు, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం పర్గత్ దివస్ సందర్భంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథమన్నారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికీ ప్రేరణగా నిలిచాయన్నారు. ఆయన ఆచరించిన ఆధ్యాత్మిక, నైతిక విలువలను మనమందరం జీవితంలో అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# డైలీవేజ్ వర్కర్ల సమ్మె 26 వ రోజు వంటావార్పు నిరసన

## హాస్టల్ వర్కర్స్ నాయకులతో వెంటనే చర్చలు జరపాలి



**ఏటూరునాగారం,అక్టోబర్ 07(జనంసాక్షి).** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్, ఆశ్రమ పాఠశాల లో డైలీ వైజ్ వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె నేటికీ 26 వ రోజు లో భాగంగా వంటావార్పు చేసి టెంటు కిందనే రోడ్డుపై భోజనాలు చేసి నిరసన తెలిపారు. నిన్న సాయంత్రం డిడి వర్కర్లను పిలిచి జీవో 64ను మేము అమలు చేయడం లేదు కదా పనిలోకి వెళ్ళండి అని చెప్పడం జరిగింది. కార్మికులు మా న్యాయమైన కోరికలు పరిష్కారం చేయాలి అంతవరకు మేము పనిలోకి వెళ్లే ప్రసక్తే లేదని అదేవిధంగా బయట వారిని ఎవరినైనా కూలికి పెట్టుకున్న ఊరుకునే ప్రసక్తి కూడా లేదని తెగేసి చెప్పడం జరిగింది. మరణించిన వారి కుటుంబ సభ్యుల్లో ఐదు ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా సేవ చేయించుకోవడం ఎంతవరకు సమంజసం అని దావూద్. నాగలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం. సంబంధిత అధికారులు స్పందించి సహృదయంతో సానుకూల వాతావరణాన్ని కల్పించి చర్చలు జరపాలని చర్చలు జరపకుండా ఇదేవిధంగా అధికారులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కె భాగ్యలక్ష్మి, ఎం జయలక్ష్మి, జి సత్యం, ఊకే సమ్మక్క, కే కమల, విజయలక్ష్మి, రాజు, సమ్మయ్య, ఇందిరా, సుమలత, సాంబయ్య, తదితరులు ఉన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## మరిపెడ సిడిపిఓ ఎం. ఎల్లమ్మ,



**మరిపెడ, అక్టోబర్ 07(జనం సాక్షి):** పౌష్టిక ఆహారంతోనే గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఎం ఎల్లమ్మ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాం పురం 1 అంగన్వాడి కేంద్రంలో, మండలంలోని తండా ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని లచ్చతండా అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవంలో భాగంగా పోషకాహారాలపై గర్భిణీలు బాలింతలు కు అవగాహన కల్పించారు. వివిధ రకాల ఆకుకూరలు పండ్లు కూరగాయలు పోషక పదార్థాలతో కూడిన పిండివంటలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ! గర్భిణీలు పౌశకాహారం తీసుకున్నట్లయితే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతులుగా పుడతారన్నారు. గర్భిణీలు బాలింతలు పాలు, పండ్లు, గుడ్లు, ఆకుకూరలు, డ్రై ఫ్రూట్స్, పల్లి పట్టీలు, తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ తేజ కళ్యాణి, సూపర్వైజర్లు పద్మ, రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు శాంతి, లీలాబాయి, సుశీల, నాగ చంద్ర, పద్మ, రోజా, భగవతి, అంగన్వాడి హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి కార్యక్రమం

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని జిఎం శ్రీనివాస్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ వాల్మీకి సంస్కృత సాహిత్యంలో గొప్ప కవి అని,రామాయణాన్ని వ్రాశారని,ఆదిత్య హృదయము అనెడి సూర్యస్తుతిని,కౌసల్యా సుప్రజా రామ అనెడి సుప్రభాతమును వ్రాసిన వారు వాల్మీకియే అని తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి ప్రతిభతో పై స్థాయికి వెళ్లడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైద,అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా సెక్రటరీ మల్లయ్య,ఎజిఎం ఫైనాన్స్ బీభత్స,డీజీఎం లు ఎస్ అనిల్ కుమార్,ఎస్టేట్స్ అధికారులు వరలక్ష్మి,సినియర్ పిఒ కాంతారావు,జిఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 7, జనంసాక్షి**మహనీయుల ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి, కొమురం భీం వర్ధంతి వేడుకలలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీ, సంబంధిత శాఖల అధికారులతో కలిసి హాజరై వాల్మీకి, కొమురం భీం చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...మహనీయుల ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని అన్నారు. సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యాలను మనకు అందించింది మహర్షి వాల్మీకి రచించిన "రామాయణం" అని, ప్రపంచానికి కర్తవ్య బోధన చేసిన మహా గ్రంథం అని అన్నారు. సత్యం, నీతి, ధర్మ మార్గాలను రామాయణం ద్వారా భవిష్యత్తు తరాలకు అందించారని, వాల్మీకి బోధనలు న్యాయం, సమానత్వ స్థాపనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు ఎదురు నిలిచి పోరాడిన వీర యోధుడు, ఆదివాసీల ముద్దుబిడ్డ కొమురం భీం అని అన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమరి మండలం జోడేఘాట్ లో జన్మించి ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి వీరోచిత పోరాటం చేశారని, ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం మహానుభావుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారి ఆదర్శాలను భావితరాలకు స్ఫూర్తిగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



## సక్రమంగా విధులు నిర్వహించాలి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి

**మరిపెడ, అక్టోబర్ 07(జనంసాక్షి):** రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సక్రమంగా విధులు నిర్వహించి వైద్య సేవలు చేయాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు. రవి అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోవైద్యాధికారి డాక్టర్ గుగులోతు. రవి ఆధ్వర్యంలో ఆశ టీవీ ఆరోగ్య కార్యకర్తల నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ !గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త (ఆశా) , ఆశాల కు ఆశ కార్యకర్త దినచర్యల పై అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రతి ఆశ గ్రామ వార్డు ఆరోగ్య సమాచారం, ఆశ డైరీ, అర్హులైన దంపతుల రిజిస్టర్, గర్భిణీ స్త్రీల రిజిస్టర్, బాలింత సంరక్షణ రిజిస్టర్, గృహములో నవజాత శిశువు , పసిబిడ్డ సంరక్షణ, శిశువులు మరియు పిల్లల వ్యాధి నిరోధక టీకాల వివరాలు, రిఫరల్ కేసుల వివరాలు,ఎన్ ర్ సి పీ, కేసుల వివరాలు, మరణముల రిజిస్టర్, (బీపీ, షుగర్ )కేసుల గుర్తింపు, డెంగ్యూ, మలేరియా, బోదకాలు, క్షయ వ్యాధి కేసులు, కుష్ఠ వ్యాధి కేసుల రిజిస్టర్ విషయాలు నమోదు చేయలని తెలిపారు. ఈ నెల లో ముఖ్యంగా కిటక జనక వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా, బోధకాలు మొదలైన వ్యాధులపై అవగాహన ప్రతి గ్రామం లో అవగాహన ప్రజలకు చెప్పలన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల,పల్లె దవాఖాన సిబ్బంది సిరి, సాయిశ్రీ, అఖిల, ఝాన్సీ, ఉపేంద్ర, సతీష్ హెల్త్ సూపెర్వైసోర్స్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మి కుమారి, మాధవి,హెల్త్ అసిస్టెంట్ ఏన్ మ్ , ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పెద్దవంగర అక్టోబర్ 07(జనం సాక్షి)**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకం. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం

పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోపెద్దవంగర మండల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకం. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయంతో పనిచేయాలి అని పిలుపునిచ్చారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను వివరించండి. ప్రజల నమ్మకం గెలుచుకోవడం ద్వారా అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలి. మన లక్ష్యం కేవలం విజయం కాదు, ప్రజల్లో పార్టీకి మరింత బలం చేకూర్చడం కూడా అని ఎమ్మెల్యే అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బానోతు నెహ్రూ నాయక్, నెమరుగోముల ప్రవీణ్ రావు, సంకపల్లి రవీందర్ రెడ్డి, కుందూరు మదనమోహన్ రెడ్డి, తోటకూరి శ్రీనివాస్, చిలుక దేవేంద్ర, ఓరుగంటి సతీష్, మూతినేని శ్రీనివాస్, హరికృష్ణ, రాజు వేణు శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**వరంగల్. ప్రతినిధి, అక్టోబర్ 7 (జనం సాక్షి):**స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి పరిశీలించాలి మంగళవారం ఏనుమాముల మార్కెట్ లోఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి లతో కలసి ఏనుమామూలుగా మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాలోని 11మండలాలకు సంబందించిన జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను, క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ లోని గోడౌన్ నెంబర్ 17ఏ, 17బి, 17సి, 17డి గదులను కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లకు గాను గదుల విస్తీర్ణాన్ని పరిశీలించారు. పోలింగ్ అనంతరం జిల్లాలోని 11 మండలాల బ్యాలెట్ బాక్స్ లను భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లు పక్కపక్కనే ఉండేలా చూడాలన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో మండలానికి సుమారుగా 14 టేబుళ్లు చొప్పున 11 మండలాలకు కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేయాలని, ఏ విధంగా అమరిస్తే సౌకర్యంగా ఉంటుందో పక్కా ప్రణాళిక చేయాలన్నారు. కౌంటింగ్ లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను అధికారులు సమీక్షించుకోవాలని, కౌంటింగ్ కొరకు కౌంటింగ్ సిబ్బంది, ఎజెంట్స్, ప్రవేశం, బయటకు వెళ్లేదారి వేర్వేరుగా బ్యారిగేట్లతో ఉండాలని, అదే విదంగా ఎన్నికల భద్రత, విద్యుత్, వి.ఐ.పి పార్కింగ్, పోలింగ్ ఏజెంట్లుకు కావాల్సిన నీటి, టాయిలెట్స్ సౌకర్యం, పార్కింగ్ లలో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల , ప్రాంతాలలో భద్రత అత్యంత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సామగ్రి గది, కమ్యూనికేషన్ గది, అబ్జార్వర్ల గది ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించారు.అవసరమైన మరమ్మత్తులు, సరిపడా లైటింగ్, కావలసిన వసతులతో పటిష్టమైన ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ కల్పన, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, హౌసింగ్ పిడి గణపతి,తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే అబద్ధపు ప్రచారాలు అసత్య ఆరోపణలు



**శాయంపేట, అక్టోబర్ 7 (జనం సాక్షి)**శాయంపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బిఆర్ఎస్ నాయకులపై అబద్ధపు ప్రచారాలు ,అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారుసోమవారం కాంగ్రెస్ మండల నాయకులు పిఎసిఎస్ లో 15 లక్షల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు, ప్రభుత్వం మీది ఉన్నది చేతనైతే దీనిపై ఎంక్వయిరీ చేయండి, చర్యలు తీసుకోండి అంతేగాని విజ్ఞత లేకుండా మాట్లాడొద్దు అన్నారు.లక్ష 15 వేల కోట్ల కాళేశ్వరం అవినీతి జరిగిందంటున్నారు. అసలు ప్రాజెక్టు మొత్తం ఖర్చు 86,000 కోట్లు మాత్రమే, లక్ష 15 వేల కోట్ల అవినీతి అనడం విజ్ఞత లేకుండా మాట్లాడడమే. ఇప్పుడు కాళేశ్వరం మరమ్మతులకు టెండర్లు పిలుస్తున్నారు. ఇన్ని రోజులు రైతులకు నీళ్లు ఇవ్వకుండా మొద్దు నిద్ర పోవడానికి కారణం ఏంటని విమర్శించారు. కెసిఆర్ పై దుశ్రప్రచారం చేసే ధ్యాస అభివృద్ధి చేయడంలో లేదు అని ఎద్దేవ చేశారు.రైతులకు యూరియా అందివ్వకుండా ఒక్క యూరియా బస్తా కోసం లైన్లో నిలబడుతూ, చెప్పులు పెడుతూ అవస్థలు పడుతుండే వారి అవసరాలు తీర్చలేని ప్రభుత్వం ఎందుకు అన్నారు .శాయంపేట మండలంలో గండ్ర దంపతులు గ్రామ గ్రామాన, మండల కేంద్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారు, ప్రజలు అభివృద్ధి ఫలాలను అందుకున్నారు మర్చిపోవడం లేదు. ఇదే క్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిధులు తీసుకొచ్చి శంకుస్థాపన చేసిన పనులను పూర్తి చేయకుండా వేసిన శిలాఫలకాలనే మళ్ళీ వేస్తూ కాలయాపన చేస్తూ రెండు సంవత్సరా లలో మీరు చేసిన అభివృద్ధి ఏది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, రామ్ శెట్టి లక్ష్మారెడ్డి,మారపెల్లి నందం, మారపెల్లి మోహన్,అరికెళ్ల ప్రసాద్ దైనంపల్లి సుమన్ , కుసుమ మహేందర్, కృష్ణారెడ్డి, దైనంపల్లి సుమన్, కర్ణాకర్, పాషా, కుథాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**కాళేశ్వరం ,అక్టోబర్08,(జనం సాక్షి )** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా గ్రీన్ వారియర్ చంద్రశేఖర్ పాల్గొని విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ, వాటి ఆవశ్యకతను వివరించారు. పర్యావరణ వ్యవస్థలో అత్యంత కీలక భాగాలైన గాలి శుద్ధీకరణ ,నేల కోత నివారణ ,వాతావరణ నియంత్రణలో వన్యప్రాణులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి అని అన్నారు. వన్యప్రాణుల చర్మము, దంతాలు, అవయవాల కోసం వన్యప్రాణులను హతమార్చటం చట్టరీత్యా నేరం అని వన్య ప్రాణులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ వన్యప్రాణుల పట్ల ప్రేమతో మెదలడం అలవాటు చేసుకోవాలని, వాటిని సంరక్షించుకోకపోతే ఆహారపు గొలుసు దెబ్బతింటుందని దానివల్ల ఎన్నో అనర్థాలను మానవాళి ఎదుర్కోవలసి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజేందర్, జ్యోతి, శ్రీధర్, రాజకుమార్, సమ్మయ్య, షహనాజ్ బేగం పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుంది

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి



**గణపురం, అక్టోబర్ 07(జనం సాక్షి):** భూపాలపల్లి జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయం జిల్లా పార్టీ అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి సమక్షంలో నగరం పల్లి గ్రామం కీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొర్రె రవి ని రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి కండువా కప్పి బీజేపీ లోకి ఆహ్వానిచడం జరిగింది. కీర్తి రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తుందని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి అభ్యర్థులు గెలవాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికంటి రవికిరణ్, దొంగల రాజేందర్, పెండ్యాల రాజు జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య, మండల నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సిఎస్ఆర్.శంకర్ వర్ధంతి




**మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7:**మహబూబాబాద్ నలందా డిగ్రీ కళాశాల సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి సి.ఎస్.ఆర్. శంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ డా. డోలి సత్యనారాయణ, సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నాంది రామయ్య, ప్రజా నాయకుడు డోలి లింగయ్య, ప్రభుత్వ విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాస్ ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.ఎస్.ఆర్.శంకర్ సామాజిక సమానతా ్వనికి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేశారు. పేద ప్రజలు ఎదుర్కొం టున్న వివక్షతను తొలగించేందుకు కృషి చేశారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల సంక్షేమం కోసం పనిచేయించగలిగిన అద్భుత అధికారి ఆయన అని వారు పేర్కొన్నారు.సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఆయన రాష్ట్రవ్యాప్తంగా రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు స్థాపించి, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్ల అమలు వంటి పలు సంస్కరణలు అమలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై. కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ శంకర్, పారా మెడికల్ ఇన్‌చార్జి కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. ప్రసాద్, సామాజిక అధ్యయన వేదిక సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరంతో చిన్నారి మృతి

### బాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,



**జనం సాక్షి నెక్కొండ,**నెక్కొండ మండలం కేంద్రం లోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన గాండ్ల అనిల్ కుమార్ కూతురు గాండ్ల సహస్ర(జాను)(09) గత నాలుగు రోజులుగా డెంగ్యూ జ్వరంతో ఇబ్బంది, పడుతూ హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సహస్ర భౌతిక గాయానికి పూలమాలలు వేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని మనో ధైర్యాన్ని నింపి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘాని సూరయ్య,మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వరరావు, ఉప సర్పంచ్ రజిత- కుమార్ కుమారస్వామి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజిరెడ్డికి ఏఎస్ఐ పదోన్నతి పోలీసు సిబ్బంది అభినందనలు

**భీమదేవరపల్లి:అక్టోబర్ 07:(జనం సాక్షి)**హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న రాజిరెడ్డి కి ఏఎస్ఐ గా పదోన్నతి లభించడంతో మంగళవారం స్టేషన్‌లోని ఎస్సై రాజు తో పాటుపోలీసు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి రాజిరెడ్డిని పూలమాలతో సత్కరించారు.రాజిరెడ్డి క్రమశిక్షణ నిబద్ధతతో విధులు నిర్వహించడం వల్లే ఈ పదోన్నతి సాధ్యమైందని సహచరులు అభిప్రాయపడ్డారు.రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ పదోన్నతి నాకు గౌరవంతో పాటు బాధ్యతను కూడా పెంచింది.ప్రజా సేవలో మరింత కృషి చేస్తాను అని తెలిపారు.

# ఘనంగా ఎస్ఆర్ శంకరన్ 15వ,వర్ధంతి వేడుకలు



**గూడూరు,అక్టోబర్07(జనంసాక్షి):**బొగ్గు గనులను జాతీయం చేయడంలో వెట్టి చాకిరీ నిర్మూలనను నిర్మూలించడంలో ఎస్ ఎన్ శంకరన్ పాత్ర కీలకమని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య అన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలురయందు సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఎస్ ఆర్ శంకరన్ 15వ, వర్ధంతిని మరియు కొమరం భీమ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై నివాళు లు అర్పించారు.అనంతరం అయన మాట్లాడుతూ ఎస్సార్ శంకరన్ ప్రసిద్ధిగాంచిన సిరిగత్తూరి రామనాథన్ శంకరన్ తమిళనాడులోని తంజావూరు జిల్లా సిరిగల తూర్ గ్రామంలో 1934 అక్టోబర్ 22న జన్మించారు. శంకరం తండ్రి రైల్వే గార్డుగా పనిచేసేవారు .ఉద్యోగరీత్యా వివిధ రాష్ట్రాలకు బదిలీ అయి వెళ్తుండడంతో ఆయన చదువు వివిధ ప్రాంతాలలో కొనసాగింది.శంకర కొంతకాలం కామర్స్ లెక్చరర్ గా పనిచేశారు. సివిల్స్ రాసి 1957 బ్యాచ్కు చెందిన ఐఏఎస్ అధికారిగా నియమితులయ్యారు.నెల్లూరు జిల్లా కలెక్టర్గా,సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా,కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా, వివిధ హోదాల్లో పనిచేశారు. ఆయన సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషన్ ను ప్రతిపాదించింది దానిని శంకరం తిరస్కరించాడు. 1987లో నక్సల్స్ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ మావోయిస్టు పార్టీ (ఎప్పట్లో పీపుల్స్ వార్)శంకరన్న తూర్పుగోదావరి జిల్లాలో కిడ్నాప్ చేశారు.పేదలు దళితుల తరపున గట్టిగా వాదనను వినిపించేవారు. బొగ్గు గనులను జాతీయం చేయడంలోనూ వెట్టిచాకిరిని నిర్మూలన నిర్మూలించడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగలు అభివృద్ధి ద్వేయంగా పనిచేశారు.గ్రామీణాభివృద్ధి కార్యదర్శిగా ఆహారహక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. దేశవ్యాప్తంగా ఐటిడిఎ లా ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించారు .ఎస్సీ,ఎస్టీ అత్యాచారాన్నిరోధక చట్టం మార్గదర్శకాలు,నిబంధనలు, రూపొందించారు.ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లకు ఊపిరి పోశారు.ఎస్సీ,ఎస్టీ జనాభా ప్రాతిపదికన దామాషా పద్ధతిలో రాష్ట్ర బడ్జెట్ నిధులు కేటాయించేందుకు ఎస్సీ ఉపప్రణాళిక గిరిజనులు ఉప ప్రణాళికకు రూపకల్పన చేశారు.శంకర అక్టోబర్ 7 -2010న హైదరాబాదులో చనిపోయారు అని అన్నారు.గూడూరు మండలంలోని బేతంచర్ల జిపిఎస్ పాఠశాలలో కొమురం భీం వర్ధంతిని, మరియు ఎస్ఆర్ శంకరన్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం జోడేఘాట్ సంకినపల్లి గ్రామంలో 1900 సంవత్సరంలో కొమరం భీమ్ జన్మించారని,ఎస్ఆర్ శంకరంన్ కూడా తమిళనాడులోని తంజావూర్ జిల్లా సిరిగలతూరు గ్రామంలో1934 అక్టోబర్ 22న,జన్మించారని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేగ సాంబయ్య,సుంచ లక్ష్మయ్య, అంగన్వాడి ఆయా కొట్టెం పూలమ్మ,విద్యార్థిని,విద్యార్థులు,పాల్గొన్నారు.

# కాంపల్లి త్రయాక్షర్ పుట్టినరోజు సందర్భంగా సాయి భోజన్



**బెల్లంపల్లి, అక్టోబర్ 7, (జనంసాక్షి)**సామాజిక సేవకుడు కాంపల్లి త్రయాక్షర్ **జన్మదిన** పురస్కరించుకొని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో త్రయాక్షర్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతరాజుల తిరుపతి, ఆరెల్లి కుమార్, కాంపల్లి త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్, మెరుగు సాయిశ్రీ, హిందు, భీమన్న, దాతలు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 7 జనంసాక్షి**అండర్ 19 కబడ్డీ పోటీల్లో జిల్లా విద్యార్థులు పాల్గొని క్రీడా నైపుణ్యత పాటించి రాష్ట్రస్థాయిలో జిల్లాకు ఖ్యాతిని పెంచాలని మంచిర్యాల జిల్లా హిందూ ఉత్సవ సమితి ప్రెసిడెంట్ చుంచు రాజు కిరణ్ పేర్కొన్నారు.మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లోని మోడల్ స్కూల్లో అండర్19 కబడ్డీ పోటీలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ తో పాటు నరేష్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో చుంచు రాజు కిరణ్, నరేష్ లు మాట్లాడుతూ.... మనోధైర్యంతో క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలని చదువుతోపాటు క్రీడల సర్టిఫికెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని విజయ దిశగా విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. పట్టుదలతో క్రీడల్లో స్ఫూర్తిని చాటి విజయాలు అందుకుంటే భవిష్యత్తు బంగారం గా ఉంటుందని అన్నారు. అనంతరం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దబ్బేట తిరుపతి మాట్లాడుతూ... విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని చాటాలని గెలుపోటములు దైవ దీనమని ప్రయత్నం మాత్రం విజయానికి నాంది అని క్రీడాకారులు స్ఫూర్తి పొందాలన్నారు. తూముల నరేష్, దబ్బేటా తిరుపతి, ఆర్టిఏ ఉద్యోగి శ్రీనివాస్ క్రీడాకారుల పరిచయనంతరం కబడ్డీ ఆడి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అండర్ 19 సెక్రటరీ బాబురావు, అండర్ 14 సెక్రటరీ యాకూబ్, పిడి నేరెళ్ల సుదీప్ తదితరులు పాల్గొన్నారు.




# న్యాయవాదుల విధుల భహిష్కరణ



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 07 ( జనం సాక్షి ) :** సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పైన సోమవారం రోజున జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, స్టేషన్ ఘన్పూర్ పట్టణకేంద్రంలో,కోర్టు న్యాయవాదులు,తమ విధుల ను భహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు కనకం రమేష్ మాట్లాడు తూ, సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన దాడి భారత న్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా మేము భావిస్తున్నామని ఇది భారత న్యాయ చరిత్రలో ఒక చీకటి రోజని అన్నారు. ఇలాంటి ఘటనలు ప్రజా స్వామ్యానికి, న్యాయ వ్యవస్థకు మంచివి కావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్, ఉపాధ్యక్షుడు మునగాల రవీందర్, జాయింట్ సెక్రెటరీ గుర్రం బాబు, మారపాక ప్రలక్ష్మణ్, లైబ్రరీ సెక్రెటరీ అమరోజు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పనికర శ్రీశైలం,న్యాయ వాదులు జోగు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## క్రిష్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్




**పాలకుర్తి, అక్టోబర్ 07(జనంసాక్షి)** రాష్ట్రంలో క్రిష్టియన్ మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని. రాష్ట్ర క్రిష్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎన్సీసీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫాస్టర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా దీపక్ జాన్ హాజరై మాట్లాడారు. దేశంలో పాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో క్రిషియన్ మైనారిటీల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అర్హులైన నిరుపేద పాస్టర్లకు ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరి చేస్తుందని అన్నారు. నియోజకవర్గం లో నిరుపేదలైన ఫాస్టర్లు జాబితాను తయారు చేసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి అందచేయాలని అన్నారు. ఫాసర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడక్కడ దాడులు జరుగుతున్నాయని అన్నారు. వాటిని నివారించేందుకు పాస్టర్లు పోలీసేస్టేషన్లో మీ పూర్తి వివరాలతో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏమైన ఘటనలు జరిగితే రక్షణగా పోలీసులు ఉంటారని అన్నారు. క్రిష్టియన్ల కోసం స్మశాన వాటిక ఏర్పాటు చేసేందుకు స్థలం ఇవ్వాలని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిష్టియన్లకు అండగా ఉంటుంద న్నారు.ఈ సమావేశం లో , ఈ.వీ. థామస్ ఉన్నారు.

# మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

## మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 07 (జనం సాక్షి):** మణపురం ఫైనాన్స్ మేనేజర్ మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించ మనిమహబూ బాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూ బాబాద్ టౌన్ పరిధిలోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ వద్దకు నిందితుడైన బానోత్ కళ్యాణ్ అనే వ్యక్తి వచ్చి తనయొక్క బంగారం వేరే బ్యాంక్ లో తాకట్టులో ఉందనీ, అక్కడ అధిక వడ్డీ కడుతున్నానీ ఆ బంగారాన్ని విడిపించి మీ బ్యాంకుకు మార్టిగేజ్ చేసుకోవాలని చెప్పగా నిందితుని మాటలు నమ్మి బ్రాంచ్ మేనేజర్ మార్టిగేజ్ కు కావలసిన మొత్తం 6,22,000 రూపాయలు నిందితుని అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేశారు. అట్టి డబ్బు ద్వారా నిందితుడు బంగారం విడిపించకుండా తన స్వంత అవసరాలకు వాడుకుని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ వారిని మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న బానోత్ కళ్యాణ్ అనే నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్ కు తరలించామని తెలిపారు.

# 29వ స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం

- దృశ్య మాధ్యమం ద్వారా సమావేశ నిర్వహణ....
- బల్దియా ప్రధాన కార్యాలయం నుండి హాజరైన మేయర్ కమిషనర్...

**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 7(జనంసాక్షి):** గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్)చైర్మన్ డా. టి.కే శ్రీదేవి అధ్యక్షతన 29 వ స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం మంగళ వారం హైదరాబాద్ నుండి వర్చువల్ గా జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ ల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భం గా జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్ చైర్మన్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులకు సంబంధించి బోర్డులో అప్రూవల్ తీసుకున్న ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు అనుమతులు పొందడం జరిగిందని పూర్తి ఐన ప్రాజెక్ట్ లు బిల్లుల మంజూరు కోసం అక్టోబర్ వరకు గడువు పొడిగించడం జరిగిందని, కొనసాగుతున్న ప్రాజెక్ట్ పనులను డిసెంబర్ లోగా పూర్తి చేయాలని ఈ సందర్భం గా చైర్మెన్ సూచించారు. ఈ కార్యక్రమం లో వర్చువల్ గా స్మార్ట్ సిటీ బోర్డు సభ్యులు ఈ ఎన్ సి భాస్కర్ రెడ్డి ,టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి , హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సి డి ఏం. ఏ డైరెక్టర్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## కోర్టు ఆవరణలో వైద్యునికి సన్మానం

**నిర్మల్ టౌన్,అక్టోబర్07,(జనంసాక్షి)** ప్రముఖ వైద్యులు డా వేణుగోపాలకృష్ణ ఉన్నత సేవలందించి ఉత్తమ వైద్యునిగా ఇప్పటికి ఎన్నో జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులు పొందారు. మంగళవారం డా.వేణుగోపాలకృష్ణ ను నిర్మల్ కోర్టు ఆవరణలో ఘనంగా సన్మానించారు. అడ్వకేట్ రామణాగౌడ్ తో పాటు మహేందర్ ,గంగాధర్,అంజద్, అమీర్, సోహెల్ షేక్ ,నరేందర్ ,రమణారావు,పోలీస్ సిబ్బంది ముత్యం ,వినోద్,భాస్కర్ ,పాల్గొని డా.వేణుగోపాలకృష్ణ ను అభినందించారు.



## తెలంగాణ మన్నెం పులి కొమురం భీమ్ వర్ధంతి

**మల్హార్, అక్టోబర్ 07(జనంసాక్షి ) :** మండలం లోని కొయ్యూరు గ్రామం లో కొమురం భీమ్ వర్ధంతి ని మంథని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కొమురం భీమ్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, గ్రామ అధ్యక్షులు భాస్కర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిశీలన

**మహా ముత్తారం అక్టోబర్ 07( జనం సాక్షి) :** భూభారతి దరఖాస్తులను పరిశీలించారు. మంగళవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ భూభారతి దరఖాస్తులను పరిశీలించి ఇంకా పరిశీలనకు ఉన్న దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని తాసిల్దార్ శ్రీనివాస్ కు తగు సూచనలు చేశారు. భూ సమస్యపై వచ్చిన దరఖాస్తులపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని తెలిపారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 07(జనంసాక్షి):** మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- టిఎన్జీఓ ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్
- కేజీకేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 07(జనంసాక్షి) :** నేషనల్ స్థాయిలో ఉత్తరకాండ్ లో అండర్ 19 లో క్రికెట్ ఆడిన పాలకుర్తి రేవంత్ గౌడ్ మరియు జూడో లో రానిస్తున్నా హార్దిక్ గౌడ్ లను కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు. ములుగు జిల్లా గౌడ విద్యార్థులు చదువు తో పాటు క్రీడాల్లో రాణించాలని టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్ విద్యార్థుల కు పిలుపు నిచ్చారు. మంగళవారం రోజున సంఘం కార్యాలయం లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చైతన్య గౌడ్ మాట్లాడుతూ తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన పాలకుర్తి రేవంత్ గౌడ్ నేషనల్ లో ఉత్తరకాండ్ లో అండర్ 19 లో క్రికెట్ ఆడటం అలాగే ఏటూరునాగారం కు చెందిన మేరుగు హార్దిక్ గౌడ్ జూడో క్రీడాల్లో రానిస్తుండటం సంతోష కరమణి అన్నారు. అనంతరం రేవంత్ గౌడ్, హార్దిక్ గౌడ్ లను ఆత్మీయ సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, వసతి గృహ సంక్షేమ అధికారి పొన్నం మానస గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్, పులి రమేష్ గౌడ్, వత్సవాయి సారయ్య గౌడ్, కేజీకేఎస్ సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్, గునిగంటి శోభన్ గౌడ్, కునూరు అశోక్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, గడ్డం రాజమౌళి గౌడ్, గండు సదయ్య గౌడ్, రాంబాబు గౌడ్, మెరుగు రఘు గౌడ్, పాలకుర్తి మధు గౌడ్, మునిగాల సురేష్ గౌడ్, బెల్లంకొండ నరేష్ గౌడ్ పాటు 50 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలయ్యే వరకూ పోరాటం

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 07(జనంసాక్షి) :** కాంగ్రెస్ బాకీ కార్డు ప్రతి ఇంటిలో ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు మనకు పడ్డ బాకీ గురించి మన దగ్గరకు వచ్చే కాంగ్రెస్ నాయకులను అడగాలంటూ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఎన్నికల హామీలు అమలు చేయడం కొరకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కొరకు కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ఈరోజు ప్రతి ఇంటికి ఇచ్చి మరొకసారి ఎన్నికల హామీలను ప్రజలకు గుర్తు చేసి రేపు రాబోవు రోజుల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఉండటం కొరకు మరి మా పార్టీ పిలుపుమేరకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. రూ 2500 ఇవ్వలేదని మహిళలు వాపోతున్నారు, కనీసం కేసీఆర్ ఉన్నప్పుడు దసరా పండుగకు చీర ఇచ్చేది రెండు సంవత్సరాల నుంచి ఒక చీర కూడా మాకు రాలేదు అని చెప్తా ఉన్నారు. చదువుకునే విద్యార్థినిలకు స్కూటీలు విద్యార్థిన్లు రాలేదని, నిరుద్యోగ భృతి గతిలేదని చెప్తా ఉన్నారు. రైతులయితే కనీసం యూరియా బస్తా కూడా దొరక మేము ఇబ్బంది పడుతున్నామని బాధపడుతున్నారు. ఇట్లా ప్రతి వర్గాన్ని ప్రశ్నిస్తే మరి ఇబ్బంది పడుతున్నటువంటి విషయాలు చెప్తా ఉన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం వారికుండేటువంటి 60 నెల కాల వ్యవధిలోపట 22 నెలలు కాలం అయిపోయింది ఇక 38 నెలలు మాత్రమే వాళ్లకు సమయం ఉన్నది. కనీసం ఇప్పటికైనా ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చినటువంటి మాట నిలబెట్టుకోవాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఒకవేళ ఇలాగే కొనసాగే పరిస్థితి ఉంటే రేపు ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ యొక్క కాల పరిమితి పూర్తయి సంవత్సరం అయిపోయింది, ఎన్నికలు పెట్టాల్సి ఉండే మొత్తం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసింది ఈ ప్రభుత్వం. ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రజలు ఓట్ల రూపంలో ఈ ప్రభుత్వానికి సరైనటువంటి గుణపాఠం చెప్పాలని సందర్భంగా మీ ద్వారా కోరుతున్నాం అన్నారు. రైతులను, యువకులను, మహిళలను మరి అన్ని వర్గాల ప్రజలను పట్టణ మరియు గ్రామీణ ప్రాంత ప్రజలను అందరిని కూడా ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. కాబట్టి తప్పకుండా సమయం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.

## సమాధానాలు చెప్పలేక ధోకా కార్డులా..?

ఇప్పటికే పట్టణంలో, గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ బాకీ కార్డులు పంపిణీ చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నామని తెలియజేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం కారణంగా భయంతో కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించకుండా వెనుకడుగు వేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేటికి రోజులు లెక్కపెట్టి చూస్తే దాదాపుగా 660 రోజులు అయ్యిందని, ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయిందని, ఒక్కసారి వాళ్లు ఇచ్చిన హామీలను గుర్తు చేద్దామని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి కాంగ్రెస్ బాకీ కార్డులు ఇస్తూ, వివరిస్తూ ప్రజలను చైతన్య పరిచే దిశలో మేము పని చేస్తుంటే, పునాదులు కదులుతాయనే భయంతో కాంగ్రెస్ నాయకులు ప్రశ్నకు ప్రశ్న వేస్తూ ఏదో డోఖా కార్డుల పేరుతో కొత్త రాజకీయం మొదలు పెట్టారని విమర్శించారు. మేము లేనివి ఇవ్వమని చెప్పుతున్నామా మీరు 100 రోజుల్లో అమలు చేస్తామన్న హామీలను అమలు చేయాలని గుర్తు చేస్తున్నామని తెలియజేశారు. రాబోయే 38 నెలలు వీళ్ళు అధికారంలో ఉంటారు కావచ్చు కాని ఈ 38 నెలలు వీళ్ళను నీడలాగ వెంటాడుతూనే ఉంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ లీడర్లు సెగ్గెం సిద్దు, కటకం జనార్ధన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ దే

**మండల పార్టీ అధ్యక్షులు సతీష్ గౌడ్**

**టేకుమట్ల అక్టోబర్ 07 (జనంసాక్షి) :** రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్దేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. రామకృష్ణాపూర్(టీ), టేకుమట్ల గ్రామాలలో బిఆర్ఎస్ డోఖా కార్డుల పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తూ ఒక్కొక్క హామీని అమలు పరుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ**

టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బోనగిరి తిరుపతి తండ్రి బోనగిరి రాజయ్య, ఇటీవల మరణించగా కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. మండలం ముఖ్య నాయకుల సహకారంతో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దుబ్యాల గ్రామానికి చెందిన గుండెబోయిన రాజు తల్లి కనకమ్మ మరణించగా వారి కుటుంబాన్ని నాయకులతో కలిసి పరామర్శించారు. దుబ్యాల గ్రామ మాజీ సర్పంచ్ బిల్లకంటి ఉమేందర్ రావు తల్లి సుగుణమ్మ ఇటీవల మరణించగా కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పాలి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి**



**రేగొండ,అక్టోబర్ 07(జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. మంగళవారం రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెంప చెల్లుమనేలా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి మద్దతు తెలపాలని కోరారు. ప్రజలు స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీ చెంప చెల్లుమనిపించేలా తీర్పు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్ జీ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కొడవటంచ ఆలయ మాజీ చైర్మన్ మాధడి కరుణాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు పగడాల ఐలయ్య,రమణయ్య,మేకల ఐలయ్య,మాజీ ఉపసర్పంచి దుంపేటి పోషలు, బిఆర్ఎస్ టౌన్ ఉపాధ్యక్షులు మేకల రాజు, కళ్లెం రవి, బుచ్చిరెడ్డి, చల్ల అశోకు,పాలకుర్తి శ్రీను,రేగొండ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ కార్యకర్తలు పని చెయ్యాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

**మరిపెడ, అక్టోబర్ 07(జనంసాక్షి) :** గెలుపే లక్ష్యం గా పని చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లకు ప్రజలు మోసపోయారని , స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని, డోర్నకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే (మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి) డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక భార్గవ ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! 6 గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసిందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎన్నికల్లో ఐక్యమత్యంగా ఉంటూ ప్రతి కార్యకర్త ఓ యుద్ధ సైనికుల పనిచేస్తూ బరిలో నిలిచిన వ్యక్తిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్థమయ్యే రీతిలో ప్రజలకు వివరించాలన్నారు. సబ్బండ వర్గాల ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ



ప్రజలకు బాకీ పడ్డ గ్యారెంటీ కార్డులను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన కార్డులను పంపిణీ చేయాలని కోరారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫ్లమైందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపును ఆపేందుకు ఎవరి తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఏ వన్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు, టిఆర్ఎస్ నాయకులు తేజావత్ రవీందర్, గుగులోతు. రాంబాబు, గుగులోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్**

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 07 ( జనం సాక్షి ) :**పౌష్టికాహారం తోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారు లు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ అన్నారు. మండలంలోని మీదికొండ గ్రామంలో గల రెండవ అంగన్వాడి సెంటర్లో మంగళవారం అంగన్వాడిటీచర్ వేల్పుల సువర్ణ ఆధ్వ ర్యంలో పోషణ మాస మహోత్సవాలు ఘనంగా నిర్వ హించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఆకుకూ రలు కూరగాయలతో కలిగే లాభాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యసమసమాజం రూపుదిద్దు కుంటుందని అన్నారు. ఈ నెల 16వ తేదీ వరకు జరగ నున్న పోషణ మహోత్సవాల్లో అంగన్వాడీటీచర్లు ప్రతి ఇంటిని సందర్శించి పోషణ లోపం ఉన్న గర్భిణీలను, తల్లులను, చిన్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్ష ణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పిల్లలకు సక్రమంగా పోషకాహా రం అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంగ న్వాడి టీచర్లపై ఉందని అన్నారు. పోషణ మాస ఉత్స వాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్ వేల్పుల సువర్ణ,వేల్పుల పోతరాజు, చిలువేరు సారయ్య, కాయితల రాజు, ఆశా కార్యకర్త లు, గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పారామెడికల్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 07(జనంసాక్షి) :** తెలంగాణ పారామెడికల్ బోర్డు హైదరాబాద్ పారా మెడికల్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదలైనది, కావున ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ఈ విద్యా సంవత్సరానికి (2025/2026) పారామెడికల్ డిఎంఎల్టీ, డిఎంఎస్ఓటిటి కోర్సుల్లో చేరుటకు అర్హులైన విద్యార్థులు (ఇంటర్మీడియట్ బైపిసి, ఎంపీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులు) తేదీ 28 /10 /2025 సాయంత్రం ఐదు గంటల లోపు ములుగు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒక వంద రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ములుగు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి స్వర్ణ కుమారి తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భాకీ కార్డ్ విడుదల

**పర్వతగిరి, అక్టోబర్ 07 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం తూరుకల సోమారం జమల్ పురం, గోరుగుట్టతండ ఎంపీటీసీ పరిధిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో ఎంపీటీసీ ఎన్నికల ఇంచార్జ్ మాడుగుల రాజు కాంగ్రెస్ భాకీ కార్డ్ విడుదల చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వంద రోజులలో 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలను అమలు చేయకుండా తప్పించుకుని తిరుగుతుందని అన్నారు. రైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ.. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదని, రైతు భరోసాను ఎగబెట్టారని వడ్లకు బోనస్ ఇవ్వలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబాల్సిన పరిస్థితి ఏర్పడిందని,అమలు కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. గ్యారెంటీ కార్డు పేరు మీద అధికారంలోకి వచ్చి 22 నెలల పాలనలో ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదని.. కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలని ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగండి అని పత్రికా ముఖంగా అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నం లక్ష్మి నారాయణ, కొల్లూరి రవి, బానోత్ దేవేందర్, మాజీ సర్పంచ్ లు ఏర్పుల శ్రీనివాస్, బానోత్ వెంకన్న, పిడుగు సాయిలు, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, సీనియర్ నాయకులు జంగిలి బాబు, మిట్టపెల్లి కమలాకర్ రావు, హర్షద్ పాష ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టోర్నమెంట్ విజేతకి ఛాంపియన్ ట్రోఫీ అందజేసిన లేతకరి రాజబాబు

**కాళేశ్వరం , అక్టోబర్ 08 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామములో గత వారం రోజుల నుండి కాళేశ్వరం గ్రామానికి చెందిన క్రిడాకారులు కాళేశ్వరం ప్రీమియర్ లీగ్ ఏర్పాటు చేసుకొని టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ఐ పీ ఎల్ తరహాలో వేలంపాటలో కొనుకున్న ప్లేయర్ లతో టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఐదు టీం లు ఈ టోర్నమెంట్ లో పాల్గొనగా మంగళవారం ఫైనల్ మ్యాచ్ జరగగా ఐ పీ ఎల్ 11 ఈ టోర్నమెంట్ విజేతగా నిలిచింది. కాళేశ్వరం ఐ పీ ఎల్ ట్రోఫీ విజేతకు మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాబు ఛాంపియన్ ట్రోఫీని అందజేశారు.

# నెక్కొండ కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ



**నెక్కొండ (జనంసాక్షి) :** నెక్కొండ మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దొఖా పార్టీ అని తెలంగాణ ప్రజలకు తెలుసు కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది 22 నెలలు అవుతున్న ఆనాడు చెప్పినటువంటి గ్యారెంటీ కార్డు చూపించి ఫోటోలు దిగి మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖం చూపెట్టే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టేటువంటి ధైర్యం లేని కాంగ్రెస్ పార్టీ డ్రామాలు అడుతు అనేక మోసాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతోందన్నారు. గ్రామాల్లో పల్లెల్లో తండాల్లో ముఖం చూప లేని కాంగ్రెస్ పార్టీ వాళ్లు స్థానిక సంస్థల ఎన్నికలలో నిలబడే ధైర్యం లేదు, ప్రతి గ్రామాల్లో నిలదీసే పరిస్థితి ఉందన్నారు. కెసిఆర్ అన్నీ పథకాలు ఇచ్చాడు, ప్రజలు అడగకున్న క్యూలైన్ లో నిలబడకుండా ఇంటికి పంపించినటువంటి ఘనత కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీకి దక్కిందిదన్నారు. సమయం వస్తే ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఊరి పొలమేర లోని ఆపి నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారు. బాకీ కార్డు ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రతి ఇంటింటికి చేరాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కోరారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు,పాక్స్ ఛైర్మెన్లు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ,పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పచ్ లు, ఎంపిటిసి లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల యూత్ నాయకులు పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ

**గణపురం, అక్టోబర్0 7 (జనం సాక్షి):** గణపురం మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన భూపాలపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని నరసింహారావు. భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసరం పంపిణీ చేశారు. మంగళవారం సీతారాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ ఓటు కోసం వచ్చే వారికీ బాకీ కార్డు చూపి వీటి సంగతేంటి అంటూ నిలదీయాలని లక్ష్మనరసింహ రావుఅన్నారు.

# 10 లీటర్ల గుడుంబా పట్టివేత

**150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

చెన్నారావుపేట, అక్టోబర్ 7 (జనం సాక్షి): 10 లీటర్ల గుడుంబాను పట్టుకొని 150 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలోని హరియనాయక్ తండలో తేజావత్ నరసింహ వద్ద 10 లీటర్ల గుడుం లబాను పట్టుకొని 150 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబాను అక్రమంగా తయారు చేస్తూ అమ్మకం చేపడుతున్న తేజావత్ నరసింహపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**శాయంపేట, అక్టోబర్ 7 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లకు సీఐ రంజిత్ రావు, ఎస్సై ప్రమోద్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించామని తెలిపారు.

# ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టివేత

**శాయంపేట, అక్టోబర్ 7 (జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని సూర్యానాయక్ తండా గ్రామం నందు పోలీస్ సిబ్బందిపెట్రోలింగ్ చేస్తుండగా బానోతు వసంత ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నాదనే నమ్మదగిన సమాచారం రాగా వెంటనే ఆచటికి వెళ్లి చూడగా వారింట్లో గుడుంబా అమ్ముతూ



కనిపించగా వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి 18 లీటర్ల గుడుం బాను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై ,గుడుంబాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలను హెచ్చరించడం జరిగింది.